సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

తీన్మార్ మల్లన్నను వెంటనే భర్తరఫ్ చేయాలి

రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు కిషన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 6 : తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం రద్దు చేసి వెంటనే ఎమ్మెల్సీ పదవి నుంచి భర్తరఫ్ చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిషన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ.. చింతపండు నవీన్‌పై వెంటనే క్రమశిక్షణా చర్యలు చేపట్టాలన్నారు. కులాల వారీగా ఘర్షణలకు దారితీసే విధంగా ఆయన మాటలు ఉన్నాయని, రెడ్డి కులంపై అనుచిత వ్యాఖ్యలు తమ మనోభావాలను దెబ్బ తీస్తున్నాయని, రెడ్డ చేతుల్లో నవీన్ ఒళ్లు చింతపండు అవుతుందన్నారు. వెంటనే రెడ్డి సమాజానికి భేషరుతుగా క్షమాపణ చెప్పాలని, లేకుంటే తమ ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. దమ్ము, ధైర్యం ఉంటే తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి తిరిగి పోటీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రావుల నర్సింహారెడ్డి, నల్ల రాజిరెడ్డి, జైహింద్‌రెడ్డి, వీసం సురేందర్‌రెడ్డి, చింతల హరికృష్ణారెడ్డి, కట్టా రఘుపాల్‌రెడ్డి, రాధారపు సంజీవరెడ్డి, పెద్ద ఇంద్రసేనారెడ్డి, గొంగిడి ప్రభాకర్ రెడ్డి, మట్టా రాజశేఖర్‌రెడ్డి, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు..

ఐనవోలు : తీన్మార్ మల్లన్నపై ఐనవోలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలంగాణ రెడ్డి సంఘం మండలాధ్యక్షుడు చింతపూరి హరికృష్ణారెడ్డి తెలిపారు. మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ, సీఎం క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యాదవరెడ్డి పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి రూ.5 వేల కోట్లు కేటాయించాలి

మాట్లాడుతున్న కొప్పు పద్మ

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 6 : మత్స్యవృత్తి రక్షణ, మత్స్యకారుల సంక్షేమం కోసం వచ్చే బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలని హైదరాబాద్ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం చైర్‌పర్సన్ కొప్పు పద్మ డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం(టీఎంకేఎంకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా మత్స్యవృత్తిపై ఆధారపడి 3 కోట్ల మంది ఉపాధి పొందుతున్నారని, దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదిస్తున్న మత్స్యకారులకు కేంద్ర బడ్జెట్‌లో నామమాత్రపు కేటాయింపులు చేయడం అన్యాయమన్నారు. ప్రతి మత్స్యకారుల సొసైటీ, మహిళా సొసైటీకి పూర్తి సబ్సిడీతో రూ.10 లక్షలు ఇవ్వాలని, మహిళా సొసైటీకి చేపల వంటకాలు, పచ్చళ్లపై శిక్షణనిచ్చి, నగరంలోని ముఖ్యమైన జంక్షన్లలో ఫిష్ స్టాల్స్ ఏ ర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. గంగపుత్ర హౌసింగ్ సొసైటీ చైర్మన్ డోలి రాజలింగం, జిల్లా అధ్యక్షుడు నిమ్మల విజేందర్, ఉపాధ్యక్షులు జునాగరి దుర్గయ్య, తెట్టె రవి, పిట్టల రవి, దువ్వ సమ్మక్క పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో దొంగతనం

ఐనవోలు, ఫిబ్రవరి 6 : తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన ఒంటిమామిడిపల్లి గువ్వలగూడెంలో బుధవారం జరిగింది. స్థానికులు, ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఒంటిమామిడిపల్లి గువ్వలగూడెం గ్రామానికి చెందిన పెండ్లి జైపాల్ కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌కు వెళ్లాడు. అదే రోజు రాత్రి 11 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లగా బీరువా తలుపులు తెరిచి ఉన్నాయి. బీరువాలో దాచిన 2 తులాల బంగారు గొలుసు, 40 తులాల వెండి పట్టీలతో పాటు రూ.5 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై శ్రీనివాస్ పోలీసు సిబ్బంది, క్లూస్ టీం సభ్యులతో కలిసి దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించి వివరాలు సేకరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Bonagani Rajamma, W/o: Sammaiah, Age: 62 years, Occ: Agriculture, R/o: H.No. 6-7, Mupparam village Dharmasagar mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages, Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard

SCHEDULE OF THE PROPERTY

That the Residential RCC House with open place bearing GP H.No. 7-15/1, to an extent of 203.06 Square yards, with a plinth area of 618.75 Square feets, within the boundaries on:

East: GP Road
West: House of Karne Srinivas
North: House of Marripelli Raju
South: GP Road

is situated at Mupparam village Dharmasagar mandal of Hanamakonda dist

Date: 06-02-2025

Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

బహిరంగ వేలం

మడికొండ, ఫిబ్రవరి 6 : మడికొండలోని మెట్టుగుట్టపై మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈవో శేషుభారతి తెలిపారు. లడ్డు, పులిహోర, కొబ్బరికాయలు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకోవడం, అభిషేక పంచామృతాలు విక్రయించేందుకు ఈ నెల 10న ఈవో కార్యాలయంలో చేపట్టే వేలంలో పాల్గొనాలని కోరారు. వాహన పార్కింగ్ రూ.26వేలు, చెరుకు బండి నిర్వహణ రూ.12వేలకు వేలం ముగిసినట్లు చెప్పారు. చైర్మన్ పైడిపాల రఘుచందర్ పాల్గొన్నారు.

విద్యార్థినులు చదువులో ప్రతిభ చాటాలి

కలెక్టర్ ప్రావీణ్య

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ, ఫిబ్రవరి 6 : విద్యార్థినులు చదువులో అత్యుత్తమ ప్రతిభ చాటాలని కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. గురువారం హనుమకొండ రెడ్డికాలనీలోని తెలంగాణ ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. విద్యార్థినులకు అందిస్తున్న మెనూ, భోజనం పరిశీలించారు. వంట సామగ్రి భద్రపరిచిన స్టోర్ రూమ్‌ను తనిఖీ చేశారు. భోజనశాలను పరిశీలించి వివరాలను బీసీ వెల్ఫేర్ డీడీ రాంరెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పరాణిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల విద్యా ప్రగతి, వసతి గృహంలో కల్పిస్తున్న సదుపాయాలు తదితర అంశాలపై విద్యార్థినులను అడిగారు. వివిధ కళాశాలలకు ఆర్టీసీ బస్సుల్లో వెళ్తున్నామని, కళాశాల, వసతి గృహం వద్ద బస్సులు ఆగేలా చూడాలని కలెక్టర్‌ను విద్యార్థినులు కోరారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సులు ఆగేలా చూస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, వారికి ఇబ్బందులు రాకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని, వసతి గృహం కిటికీలు, తలుపులకు దోమలు రాకుండా మెష్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖలో పలువురికి పోస్టింగ్..

హనుమకొండ జిల్లా రెవెన్యూ శాఖలో పలువురికి పోస్టింగ్ ఇస్తూ కలెక్టర్ ప్రావీణ్య ఉత్తర్వులు జారీ చేశారు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న సునీల్ యాదవ్, స్పందనను జిల్లాకు కేటాయించగా వీరికి పోస్టింగ్ ఇచ్చారు. వీరిలో సునీల్ యాదవ్‌ను పరకాల ఆర్డీవో ఆఫీసుకు పోస్టింగ్ ఇవ్వగా డిప్యూటేషన్‌పై వరంగల్ ఎంపీ కడియం కావ్య పీఏగా విధులు నిర్వర్తించనున్నారు. స్పందనకు ధర్మసాగర్ తహసీల్దార్‌గా పోస్టింగ్ ఇవ్వగాచ అక్కడ పనిచేస్తున్న కిరణ్‌ను ఆత్మకూర్‌కు బదిలీ చేశారు. వరంగల్ జిల్లాలో విధులు నిర్వర్తిస్తూ డీటీ పదోన్నతిపై జిల్లాకు కెటాయించిన సత్యనారాయణను హనుమకొండ ఆర్డీవో ఆఫీసుకు పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

యువతకు ఉపాధి అవకాశాలు..

యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడం కోసం పరిశ్రమలు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో 'డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ' (డీఈఈటీ)ను సర్కారు ప్రారంభించినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగార్థుల ప్రాథమిక సమాచారంతో పాటు విద్యార్హతలు, నైపుణ్యాలు మొదలగు మౌలిక సమాచారంతో తమ ప్రొఫైల్ పూర్తి చేయాలన్నారు. వివరాల ఆధారంగా వ్యక్తిగత రెజ్యుమేను అందిస్తుందని తెలిపారు. నైపుణ్యాలు, విద్యార్హతలు, నివాస ప్రాంతం ఆధారంగా ఉద్యోగ సమాచారం అందుతుందని తెలిపారు. మ్యానుఫాక్చరింగ్, ఐటీ, ఫార్మా, అగ్రికల్చర్ తదితర రంగాలకు సంబంధించిన ప్రైవేట్ సంస్థల యజమానులు వారికి కావాల్సిన నైపుణ్యాలు, అనుభవం అర్హతలను తెలియజేస్తూ ఉద్యోగాలు ప్రకటిస్తారన్నారు. ఏఐ ఆధారంగా పనిచేసే ఈ ప్లాట్‌ఫామ్ నిరుద్యోగులు, ఉద్యోగదారులను కలుపుతూ సమాచారం అందిస్తుందన్నారు. ఉద్యోగార్థులు డీట్ అధికారిక వెబ్‌సైట్ https://deet.telangana.gov.inను సందర్శించాలని కలెక్టర్ కోరారు.

ఎమ్మెల్యేను ఆత్మీయంగా పలకరించిన దాస్యం

ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ఆరోగ్య విషయాలు తెలుసుకుంటున్న దాస్యం

హనుమకొండ, ఫిబ్రవరి 6 : ఇటీవల స్వల్ప అనారోగ్యానికి గురైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ను గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ కలిశారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

రైతులకు త్వరగా పంట రుణాలు అందజేయాలి

మాట్లాడుతున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని

హనుమకొండ, ఫిబ్రవరి 6 : రుణమాఫీ ద్వారా లబ్ధి పొందిన రైతులకు త్వరగా కొత్త పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు సూచించారు. గురువారం నక్కల గుట్టలోని వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన డీసీసీ బ్యాంకు మేనేజర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన టార్గెట్లను గడువులోగా సాధించాలన్నారు. రుణాలు రికవరీ చేసి సంఘాలను పటిష్టం చేయాలని సూచించారు. ఐఆర్ఏసీ నామ్స్‌కి లోబడి మొండి బకాయిలు 2శాతానికి మించకుండా రికవరీ చేయాలని మేనేజర్లను ఆదేశించారు. టర్నోవర్ రూ. 2500 కోట్లకు చేరుకునేలా ప్రయత్నించాలన్నారు. సమావేశంలో సీఈవో వజీర్ సుల్తాన్, డీజీఎం అశోక్, ఏజీఎంలు మధు, గొట్టుం స్రవంతి, బోడ రాజు, గంప స్రవంతి, కృష్ణమోహన్, డీఆర్ ఓఎస్డీ విజయ కుమారి పాల్గొన్నారు.

సీఏ పాలోమి నిఖిల్‌కు అభినందనలు

పాలోమి నిఖిల్

హనుమకొండ, ఫిబ్రవరి 6 : సీఏ పట్టా సాధించిన పాలోమి నిఖిల్‌ను పలువురు చార్టర్డ్ అకౌంటెంట్లు అభినందించారు. గురువారం హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో ఐసీఏఐ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో జరిగిన స్నాతకోత్సవంలో వరంగల్ నుంచి సీఏ గంగిశెట్టి పాలోమి నిఖిల్ సంస్థ అధ్యక్షుడు సీఏ రజత్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు. ఆమెకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ సీఏ పీవీ నారాయణరావు అభినందనలు తెలిపారు.

బీసీ జనగణనపై ప్రజల్లో అనిశ్చితి

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 6 : రాష్ట్రంలో బీసీ జన గణనపై ప్రభుత్వం విడుదల చేసిన లెక్కలపై అనిశ్చితి నెలకొందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ఆరోపించారు. మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా తల్లి మృదిచెందగా, గురువారం కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీ జనగణనపై ప్రజల ముందు లెక్కలతో చూపించాలన్నారు. ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి అదరి శ్రీనివాస్, నాయకులు ఉట్కూరి రాములు, అదరి రమేశ్, కొంగల రాంచంద్రారెడ్డి, మార్పు సంజీవరెడ్డి, సుంచు కుమారస్వామి, రవి పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతల పూడ్చివేత

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 6 : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యావికాస ప్రేరణ ఫౌండేషన్, రోటరీ క్లబ్, ఏకశిల వాకర్స్ అసోసియేషన్, ఏకశిల సైకిల్ వాకర్స్ అసోసియేషన్ సంయుక్తంగా హనుమకొండలోని ప్రభుత్వ మర్కజీ ఉన్నత పాఠశాల ఎదుట గుంతలతో ప్రమాదకరంగా మారిన రోడ్డును రీసైకిల్ మెటీరియల్‌తో పూడ్చి బాగుచేశారు. కార్యక్రమంలో మర్కజీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవీ రామారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమికి హద్దుల ఏర్పాటు

ధర్మసాగర్, ఫిబ్రవరి 6 : మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి గుర్తించి హద్దులు ఏర్పాటు చేశామని తహసీల్దార్ సదానందం అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలోని సర్వే నంబర్ 1058లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని తెలిపారు. ఈ భూమిపై సర్వే చేయగా, నోముల మోహన్‌రెడ్డి పేరుపై 24 గుంటలు ప్రభుత్వ భూమి ఉందని గుర్తించామని, దానికి హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వేశామన్నారు.

మూర్ఛ వ్యాధితో రైతు మృతి

భిక్షపతి(ఫైల్)

ఐనవోలు, ఫిబ్రవరి 6 : మూర్ఛ వ్యాధితో రైతు మృతి చెందాడు. ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కత్తుల భిక్షపతి(50) బుధవారం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. ఉదయం 10 గంటల సమయంలో భిక్షపతి భార్య కవిత అతడిని టిఫిన్ ఇచ్చి కూలి పనికి వెళ్లింది. ఆమె సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చే సరికి భర్త ఇంటికి రాలేదు. దీంతో వారి కుమారుడు జశ్వంత్ ఇంటి చుట్టు పక్కల వారితో కలిసి బావి దగ్గరకు వెళ్లారు. మక్కజొన్న చేనులో భిక్షపతి మృతదేహం కనిపించగా, స్థానికులు భార్య కవితకు ఫోన్ చేసి చెప్పారు. అక్కడి చేరుకున్న కవిత పోలీసులకు సమాచారం అందించింది. ఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై శ్రీనివాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఎంజీఎం దవాఖానకు తరలించారు. కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి

ఐనవోలు, ఫిబ్రవరి 6 : ఆడపిల్లలు అన్ని రంగాల్లా రాణించాలని జెండర్ స్పెషలిస్టు స్వర్ణలత అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో బేటీ బచావో బేటీ పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్పోర్ట్స్ వీక్‌లో భాగంగా విద్యార్థులకు గేమ్స్ నిర్వహించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వో సునీత, పీడీ జయశ్రీ, మానస పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి సిరికొండ పరామర్శ

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సిరికొండ

శాయంపేట, ఫిబ్రవరి 6 : మండలంలోని కొప్పుల గ్రామ మాజీ సర్పంచ్ గోలి నారాయణరెడ్డి ఇటీవల మృతి చెందారు. గురువారం మండలి బీఆర్ఎస్ పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి కొప్పులకు చేరుకొని నారాయణరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన కుమారుడు మాజీ సర్పంచ్ గోలి మహేందర్‌రెడ్డిని పరామర్శించారు. సిరికొండ యువసేన జిల్లా నాయకుడు బేరుగు రాకేశ్, బగ్గి రమేశ్ ఉన్నారు.

ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలి

డీఎంహెచ్‌వో అప్పయ్య

ఆత్మకూరు ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

ఆత్మకూరు, ఫిబ్రవరి 6 : ప్రభుత్వ వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌వో అప్పయ్య అన్నారు. గురువారం నీరుకుళ్ల, గూడెప్పాడ్, ఆత్మకూరు ఉప కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి బాలింతలకు అందించే వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు మెరుగైన వైద్యం అందించి, ప్రభుత్వ హాస్పిటళ్లలో డెలివరీ కోసం వచ్చేలా ప్రోత్సహించాలని సూచించారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు సేవలను అందించాలని, వారిలో మానసిక ధైర్యం కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన నీరుకుళ్ల లోని ఆశ కార్యకర్త ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి స్పందన, సూపర్‌వైజర్ సంపత్ పాల్గొన్నారు.

గుట్కా, అంబర్ ప్యాకెట్ల పట్టివేత

పట్టుకున్న గుట్కాలతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 6 : మండల కేంద్రంలో గురువారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు రూ.54,130 విలువైన నిషేధిత గుట్కా, అంబర్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. మండల కేంద్రంలోని తోకల శ్రీనివాస్ గుట్కా, అంబర్ ప్యాకెట్లు అమ్ముతున్నారనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ నేతృత్వంలో పోలీసులు అతని పాన్ టేలా, ఇంట్లో దాడులు చేసి భారీ ఎత్తున నిల్వ చేసిన వాటిని పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్, సిబ్బంది విఠల్ పాల్గొన్నారు. నిందితుడు శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

జాతీయ స్థాయి క్రీడలకు కేజీబీవీ విద్యార్థిని సుష్మ

కమలాపూర్, ఫిబ్రవరి 6 : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న కౌడగాని సుష్మ జాతీయ క్రీడలకు ఎంపికైనట్లు ప్రత్యేకాధికారి అర్చన గురువారం తెలిపారు. పంగిడిపల్లి గ్రామానికి చెందిన సుష్మా 68వ ఎస్జీఎఫ్ఐ క్రీడల్లో ఫెన్సింగ్ ఆటలో రాణించి జాతీయ క్రీడలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ నెల 8న బీహార్‌లోని పాట్నాలో జరిగే ఎస్జీఎఫ్ అండర్-19 క్రీడల్లో పాల్గొంటుందన్నారు.

ఉప్పల్ గ్రామాన్ని మండలం చేయాలని ధర్నా

- **ప్రకటించకుంటే స్థానిక ఎన్నికలు బహిష్కరిస్తాం**
- **మండలం అయ్యేదాక పోరాటం చేస్తాం : అఖిలపక్షం నాయకులు**

కమలాపూర్, ఫిబ్రవరి 6 : మండలంలోని ఉప్పల్ గ్రామాన్ని మండలం చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో రెండో రోజు ధర్నా నిర్వహించారు. గురువారం పరకాల-హుజూరాబాద్ రహదారిపై భీంపల్లి క్రాస్ రోడ్డు వద్ద అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు డప్పుచప్పుళ్లతో బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉప్పల్‌కు మండలమయ్యే అన్ని అర్హతలు ఉన్నా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, పదివేల జనాభా ఉండి అతిపెద్ద మేజర్ పంచాయతీగా ఉన్నప్పటికీ మండలం చేయడం లేదన్నారు. ఉప్పల్ మండలంగా ప్రకటించకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను గ్రామస్తులంతా బహిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మండలంగా ప్రకటించకుంటే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. కాగా, ధర్నాకు చేస్తున్న నాయకులకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మద్దతు తెలిపారు. ఉప్పల్‌ను మండలం చేయాలని హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అఖిల పక్షం నాయకులు మాజీ ఎంపీటీసీ సంపత్‌రావు, మాజీ సర్పంచ్ దేవేందర్‌రావు, తోట సురేశ్, అద్భుతరావు, మొండెద్దుల రాజమౌళి, కో ఆప్షన్ మాజీ సభ్యుడు చోటేమియా, ముజీబ్‌హుస్సేన్, మాజీ ఉపసర్పంచ్ ఓదెలు, జక్కుల రాజు, రాణాప్రతాప్, రాజ్‌కుమార్, భాస్కర్, క్రాంతికుమార్, పోతిరెడ్డి రఘు, శ్రీధర్‌రావు, బాబన్న, రాంచందర్, శ్రీనివాస్, స్వామి,భూమారావు, సంపత్ తదితరులున్నారు.

ఉప్పల్‌లో ధర్నా చేస్తున్న అఖిలపక్షం నాయకులు, గ్రామస్తులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**

NTW-332462

WANTED

jobs Apply Now!

★శ్రీ ఆర్ముఖ బార్ & రెస్టారెంట్ కరీమాబాద్ యందు పనిచేయుటకు వర్కర్లు వెంటనే కావలెను. సంప్రదించగలరు. సెల్ : 8019803598.

NTW-326593

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

రిటైల్ లెండింగ్ అండ్ పేమెంట్ గ్రూప్
(లోకల్ ఆఫీస్/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్, # 5-2-183/184, మోతి స్క్వేర్, 3వ అంతస్తు, బర్.పి. రోడ్, సికింద్రాబాద్-500003

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, గిగాఫ్లెక్స్, NPC-1, TTC ఇండస్ట్రియల్ ఏరియా, ముగల్సన్ రోడ్, ఎయిరోలి, నవీ ముంబాయి-400708. నమోదిత కార్యాలయం: "త్రిసూల్", 3వ అంతస్తు, సమర్థేశ్వర్ టెంపుల్ లా గార్డెన్ ఎదురుగా, ఎల్లిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన లోన్ నం. PHR029202199366లో 1. శ్రీ అన్వర్ అ